ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 12
పేజీలు : 3

గురువారం, జులై 31, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల కౌంటర్



**టీ మీడియా, జులై30 ,హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కౌంటర్ ఇచ్చారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు.తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు.కేంద్రం సప్లై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్? రావు

మిగతా 3లో



# నిధుల కోసం ఎదురుచూపులు



- చేతులు చూస్తున్న పంచాయతీలు
- బ్లీచింగ్ కూడా చల్లలేని పరిస్థితి

**టీ మీడియా,జూలై 30, సింగరేణి(కారేపల్లి):**

**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు అడుగులు వెనక్కి వేస్తున్నాయి. ఓ వైపు బురదలో మునిగిన రోడ్లు, మరోవైపు చెత్తతో నిండిన వీధులు ఇవే ఇప్పుడు గ్రామ ప్రజల నిత్యజీవిత దృశ్యాలు.**

**నిధుల కొరత**

దాదాపు అన్ని పంచాయతీలు ఖాళీ ఖజానాలతో ఊపిరాడక అల్లాడుతున్నాయి.గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోతోంది. ట్రాక్టర్ రిపేర్ చేయాలన్నా డబ్బు లేదు. బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదు. వీధిదీపాలు చెడిపోయినా వాటికి మరమ్మత్తులే కాదు, కరెంట్ బిల్లు చెల్లించలేని స్థితిలో పంచాయతీలు ఉన్నాయి. ప్రజల నిత్య అవసరాలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం తీవ్రంగా తలెత్తుతోంది.ఒకవైపు ప్రజలు మండిపడుతున్నారు%ౌ% మరోవైపు అధికారులు మెమోలు పెడుతున్నారు%ౌ% మేము మాత్రం ఖాళీ చేతులతో నిలబడి చూస్తూ వేదన అనుభవిస్తున్నాం అంటూ పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. నిధులు లేకపోతే వ్యవస్థ నడవదన్న సత్యాన్ని పాలకులు గుర్తించడంలేదు.కాంట్రాక్టర్లు సైతం మళ్ళీ కొత్త పనులు చేయడానికి మొహం చాటుతున్నారు. పాత బిల్లులే ఇప్పటివరకూ రాలేదు. కొత్తగా ఎలా చేయాలి?అంటూ వాళ్లు స్పష్టంగా తిరస్కరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్న ఆశలే నిరాశగా మారిపోతున్నాయి.కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాండ్స్ నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల

మిగతా 3లో



## పోడుకు వెళ్తున్న జేసీబీల అడ్డగింత

- ఎఫ్‌డీవో హామీతో ఆందోళన విరమణ

**టీ మీడియా,జులై30, సింగరేణి (కారేపల్లి):**

ప్లాంటేషన్ పోడులో ఫారెస్టు అధికారులు పనులు ప్రారంభించారు. ప్లాంటేషన్ పోడుపై పోడుదారులు, ఫారెస్టు మధ్య వివాదం సాగుతూ ఉద్రిక్తలకు దారితీసి కేసుపెట్టుకునే వరకు వచ్చింది. ఈక్రమంలో ఫారెస్టు అధికారులు వివాదస్పద ప్లాంటేషన్ పోడులో మంగళవారం నుండి పనులు ప్రారంభించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ పరిధిలోని పోలీస్ సిబ్బంది ,సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్సైల ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఫారెస్టు అధికారులు బుధవారం కూడా పనులు చేయటానికి జేసీబీలతో ప్లాంటేషన్ పోడుకు వెళ్తుండగా పోడుదారులు అడ్డుకున్నారు. జేసీబీలను అడ్డుకోని తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ప్లాంటేషన్‌లో పనులు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు, పారెస్టు అధికారులు, పోడుదారులతో మాట్లాడారు. పోడుపై హక్కులు తెచ్చుకుంటే మీ జోలికి రామన్నారు. ప్లాంటేషన్ వేయాలని లక్ష్యం కోసం

మిగతా 3లో

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**టీ మీడియా,జులై30,పాల్వంచ:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-మహిళల పేరిట సంక్షేమ పథకాలు



**టీ మీడియా,జులై30,నేలకొండపల్లి:**

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మిలుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మంద్రాజుపల్లి గ్రామంలో మంద్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు

మిగతా 3లో

# మాజీ ఎంపీ నామ చేతుల మీదుగా ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభం

**టీ మీడియా,జులై30,ఖమ్మం:** నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హెూల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి,



నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





## ప్రత్యామ్నాయ పోడుతోనే ప్రజాసంఘాలు

**టీ మీడియా,జులై30, సింగరేణి (కారేపల్లి) :**

ఫారెస్టు అధికారులు తమ టార్గెట్ పూర్తిచేయటం కోసం పేదల్కెన పోడుదారులను బలి చేయటం భవ్యం కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు ఉన్నారు. పోడు సమస్యపై ఫారెస్టు, పోలీసులతో అధికారులతో మాట్లాడిన అనంతరం వారు మాట్లాడుతూ 2007లో పోడు హక్కులు ఇచ్చే సమయంలో ప్రస్తుతం ప్లాంటేషన్ పోడు ఉన్న ప్రాంతాలను సాగుచేస్తున్న పేదలను హద్దులుగా చూపి హక్కుపత్రాలు ఇచ్చారన్నారు. సాంకేతిక కారణాలతో ఆనాడు హక్కులు కల్పించలేదన్నారు. తర్వాత కాలంలో పేదల సాగు పోడును ప్లాంటేషన్‌కోసం ప్రత్యామ్నాయ పోడు ఇస్తామని పేరుతో పోడును తీసుకోని వారిని ఇబ్బందులకు గురిచేయటం ఎంతవరకు సమజసమన్నారు. ఫారెస్టు ఉన్నతాధికారులు గడువులు పెట్టి కాలయాపన చేయకుండా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు తాళ్లపల్లి కృష్ణ, పండుగ కొండయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు, ఎఫ్ఆర్సీ కమిటీ అధ్యక్షులు వజ్జా రామారావు, కరపటి సీతారాములు, మంగిలాల్, లక్ష్మయ్య, సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర, బాదావత్ శ్రీను, పోడుదారులు, కరపటి అరుణ, మల్లమ్మ, వెంకమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో పర్యటించిన ట్రైనీ కలెక్టర్

**టి మీడియా, జూలై 30, పినపాక ప్రతినిధి**

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ బుధవారం మణుగూరు మండలంలో పర్యటించారు. శిక్షణలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం, భవిత సెంటర్, రైతు వేదిక, ఐకేపీ కార్యక్రమం, పగిడేరు లోని జియోథర్మల్ ప్రాజెక్టలను పరిశీలించారు.ఈ సందర్భంగా సౌరభ్ శర్మ మండల పరిషత్ విధులను సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్య, గిరిజన సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి, ఆరోగ్యం, మహిళా %డ% శిశు సంక్షేమం, ప్లానింగ్, , అటవీ, పరిశ్రమలు, రవాణా డిపార్ట్‌మెంట్ అధికారులతో సంభాషించారు. వివిధ శాఖల కార్యక్రమాలు పథకాల అమలు తీరును అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలకు బల్లా,కుర్చీల వితరణ

**టీ మీడియా,జులై30, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లి మండలం ముత్యాలగూడెం ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయ దంపతులు పాయం పాపారావు%–%పల్లవి లు బల్లా, కుర్చీలు లను వితరణ చేశారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ దంపతులు బల్లా, కుర్చీలను ఎంఈవో దుగ్గిరాల జయరాజు చేతులమీదిగా పాఠశాలకు అందజేశారు. దాతల్కెన ఉపాధ్యాయ దంపతులను ఎంఈవో అభినందించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు వి.శ్రీనివాసరావు, వి.జయ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చ్కెర్మన్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**టి మీడియా, జూలై 30,పినపాక ప్రతినిధి:**

అశ్వాపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సొంతింటి కల సాకారం అవుతున్న వేళ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.బుధవారం అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలో కన్నబోయిన మంగమ్మ, రాగి స్వరూప ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ముగ్గు పోశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు శశికాంత్, గ్రామ అధ్యక్షులు బొల్లం ఐలయ్య, విజయ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోసిన్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు అవగాహన

**టి మీడియా, జూలై 30,పినపాక ప్రతినిధి:** అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తహసిల్దార్ మణిధర్ అధ్యక్షతన జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజిబ్ దరిపా వివిధ అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, విజయవాడ 10వ బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వరదలు, విపత్తులు, అగ్నిప్రమాదం వంటి సంఘటనలు జరిగిన సమయంలో ప్రజలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలో వివరంగా చేసి చూపించారని, ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ ప్రాంతంలో ఏదో సమయంలో గోదావరి నదికి వరదల సంభవిస్తూ ఉంటాయని, దాని దృష్ట్యా ఎన్ డిఆర్ఎఫ్ సూచనలు, సలహాలు పాటించాలని అన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజిబ్ దరిపా కళాశాల విద్యార్థుల చేత కొన్ని రకాల ఆపత్కాల నివారణ అంశాలను చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యన్ శేషుబాబు, ఎన్ డి ఆర్ఎఫ్ సిబ్బంది జగదీష్, తిరుపతిరావు, అరవింద్ కెఆర్ దుబే, చిన్ని రాము, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వాదాలు.. పరామర్శలు

**మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన**

**టీ మీడియా,జులై30,ఖమ్మం:**బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అహ్మద్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధ-వెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వాదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్తవులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వడ్డే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, మస్తాన్, రఘు, దేశబోయిన మంగారావు, నారుమళ్ల వెంకన్న, ఎదునూరి శ్రీను, వాసిరెడ్డి సుబ్బారావు, రామ సీత, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరరావు, షారుక్ లతో పాటు తెలుగుదేశం నాయకులు నరేష్, భూపతి, అంజి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలి

**-డీఏఓ పుల్లయ్య**

**టీ మీడియా,జులై30,బోనకల్లు :** ఎరువుల డీలర్లు రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య అన్నారు. బుధవారం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్రతో కలిసి బోనకల్లు మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దన్నారు. అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలన్నారు. మండల పరిధిలో ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల్లో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులెవరూ యూరియా కోసం ఆందోళన పడవద్దన్నారు.అనంతరం మండలంలోని పత్తి పంటలను పరిశీలించారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మిలీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకుని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. పెసర పంటను పరిశీలించి పొగాకు లద్దె పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మిలీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులందరూ నానో (ద్రవ) యూరియా వాడటం ద్వారా పంట ఉత్పాదకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ పసునూరి వినయ్ కుమార్, ఏఈఓ షేక్ హుస్సేన్ సాహెబ్, సహకార సంఘం సెక్రటరీలు పాల్గొన్నారు.

## కమీషన్ వెంటనే విడుదల చేయాలి

**-సుంకర రామారావు**



**టీ మీడియా,జులై30,బోనకల్లు :** ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు డీలర్లు బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కమీషన్ రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇవ్వక పోవడంతో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏప్రిల్, మే నెలతో పాటు మరో మూడు నెలల కమీషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఐదు నెలలుగా కమీషన్ ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో ఉన్న రేషన్ డీలర్లు షాపుల అద్దెలు కట్టలేక, కుటుంబాన్ని నడిపించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే ఏప్రిల్, మే నెల కమీషన్లు పెండింగ్‌లో ఉండగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్ల కృషితో తెలంగాణ రాష్ట్రాన్ని రేషన్ బియ్యం పంపిణీలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంచినట్లు వెల్లడించారు. రేషన్ డీలర్ల కష్టాన్ని ప్రభుత్వం మరవడం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా రేషన్ డీలర్లకు కమీషన్ పెంచి గౌరవ వేతనం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పంట కాలువను బాగు చేస్తారా ? లేదా ?

**టీ మీడియా,జులై30, చంద్రుగొండ**

సీతాయిగూడెం వెంగళరావు ప్రాజెక్టు పంట కాలువను బాగు చేస్తారా లేక పంటలు ఎండేవరకూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా ? అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని, అధికారుల తీరును ప్రశ్నించాడు. మంగళవారం దామరచర్ల గ్రామ శివారులోని వెంగళరావు ప్రాజెక్టు తెగిన ఎడమ పంట కాలువను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. కాలువ తెగినా ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించాడు. అధికారులు అలసత్వంగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి దాపరించిందన్నారు. రైతులు తమ స్వంత ఖర్చులతో తెగిన కాలువకు మరమ్మతులు చేసుకుంటుంటే అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారన్నారు. ఈ జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎందుకు రివ్యూ చేయటం లేదన్నారు.

# కార్మికుల రెగ్యులరైజేషన్ చేయాలి

## మేగడి సైదులు

**టి మీడియా,జులై 30 ,పాలేరు ప్రతినిధి:** తిరుమలయపాలెం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలోఎంపీడీవో నీ కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పాలేరు డివిజన్ ఉపాధ్యక్షులు మేగడి సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరేజేషన్ చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కార్మిక వర్గ పరిస్థితి దిగజారే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను ధరల పెరుగుదలతో సమానంగా పెంచలేదు కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా అప్రజాస్వామ్య పాలన కొనసాగించింది, కార్మిక డిమాండ్స్ ను ఖతార్ చేయలేదు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ టైం స్కేల్ విధానాన్ని తీవ్రంగా దుయ్యపట్టి రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ నెరవేర్చలేదు బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను ఉద్యోగులను అన్యాయం చేసిందంటూ గగ్గోలు పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్మికులకు అనేక హామీలను ఇచ్చింది ప్రభుత్వ సంస్థల్లో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు వేతనాల పెంపుదల చేస్తామని తీసుకువచ్చి వేతనాల కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికుల సమస్యల పట్ల జూలై 31న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనలో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ధర్నాను



నిర్వహించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు డి వెంకన్న, ఎన్ బాబు, బిక్షం, రమేషు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోయపాటి,ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్

**ఎన్నికల సంఘం అధికారి కొత్తా వెంకటేశ్వరరావు**

**టీ మీడియా,జులై30,ఖమ్మం:** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయిందని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ సంఘానికి ఎన్నికలు నిర్వహించవలసి ఉన్నది. అయితే కమిటీ సభ్యులు ముందుగా సమావేశమై అధ్యక్షులతో పాటు రెండవ ఉపాధ్యక్షులు, మొదటి రెండవ సహాయ కార్యదర్శిలు, కోశాధికారి పదవులతోపాటు ఎనిమిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ఆయన బుధవారం పత్రికలకు విడుదల చేశారు. అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి, రెండవ ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్, మొదటి సహాయ కార్యదర్శిగా షేక్ మస్తాన్ వలి, రెండవ సహాయక కార్యదర్శిగా మహమ్మద్ హలీం, కోశాధికారిగా చంద్ర సీతారాంలను, కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ సైదులు, కల్లట్లవల్లి వెంకన్న, గుమ్మడి శ్రీనివాస్, పల్స సైదులు, పోటు వెంకటేష్ భూక్య కృష్ణ, మహమ్మద్ ఇజహార్, ముప్పారపు ఉపేందర్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటి ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పదవులకు ఈ నెల 3వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి ఉపాధ్యక్ష పదవికి తేజావత్ వీరన్న పొట్లపల్లి సవరయ్యలు, ప్రధాన కార్యదర్శి ప్రాథమిక కొమ్ము మధు కుమార్ దగ్గు శ్రీనివాసరావు షేక్ జానీ బాబు సుంకి సుందరయ్య లు పోటీపడుతున్నారు. వీటికి సంబంధించిన ఎన్నికలు ఈ నెల 3వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు. లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించనున్నామని ఆయన తెలిపారు.

**ధృవీకరణ పత్రాలను అందజేసిన కొత్తా**

ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బోయపాటి కృష్ణకుమారి రెండవ ఉపాధ్యక్షులు బాల్తుశ్రీనివాసులకు కమిటీ సభ్యులకు ధృవీకరణ పత్రాలను వెంకటేశ్వరరావు అందజేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

**వెంకటాపురం హాస్టల్‌ను పరిశీలించిన ఎంపీడీవో రాజారావు**

**టీ మీడియా,జులై30, వేంసూరు**

మండల పరిధిలోని వి.వెంకటాపురం బీసీ సంక్షేమ హాస్టల్‌ను బుధవారం ఎంపీడీవో రాజారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, వంటశాలు, స్టోర్ రూమ్, ఆర్ఓ వాటర్ పనితీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హెచ్‌డబ్ల్యుఓ కృష్ణ కిరణ్‌కు పలు సూచనలు అందిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పరిశీలించినట్లు చెప్పారు. హాస్టల్ నిర్వహణ పరిసరాలు పరిశుభ్రత మరుగుదొడ్లు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. ఇదేవిధంగా కొనసాగించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని వంట చేసే వారిని అడిగి తెలుసుకున్నారు.

## బీజేపీ నేతలకు

ఆరోపించారు. బ్లాక్? మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

.

## కోటేశ్వరులను చేయడమే

2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పోడుకు వెళ్తున్న జేసీబీల అడ్డగింత

ప్రత్యామ్నాయం పోడు చూపుతామని మభ్యపుచ్చి మా జీవితాలు ఆగం చేయాలని చూస్తున్నారని పోడుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి పట్టాలు తేచ్చుకోవాలని తమ విధులకు ఆటంకం కల్పించవద్దని సూచించారు. ప్లాంటేషన్ పోడు కోసం మాత్రమే ప్రత్యామ్నాయం పోడు చూపుతామని ఫారెస్టు అధికారులే హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రభుత్వం ద్వారా హక్కు తెచ్చుకోవాలని చెప్పటం ఎంతవరకు సమంజసమన్నారు. కేసులు పెట్టి నిర్భందాలు పెట్టిన మా పోడుదక్కేవరకు పోరాటం ఆగేదిలేదని తేగేసి చెప్పారు.

**చర్చిద్దాం రండి - ఎఫ్‌డీవో వెంకన్ననాయక్**

ప్లాంటేషన్ పనులకు అడ్డుచెప్పవద్దని ప్లాంటేషన్ పోడుదారుల సమస్యలపై ఖమ్మం ఫారెస్టు కార్యాలయంలో చర్చిద్దామని ఎఫ్‌డీవో వెంకన్ననాయక్ అన్నారు. పోడుదారులతో మాట్లాడిన ఆయన జేసీబీలను వదిలివేయాలని రెండురోజుల తర్వాత సమస్యలపై చర్చిద్దామన్నారు. దీంతో పోడుదారులు జేసీబీలను వదిలివేశారు.

## నిధుల కోసం

విడుదలకు దారులే కనిపించట్లేదు. ఎలక్షన్లపై స్పష్టత లేక పాలన తిరుగుబాటు బాటలో పయనిస్తోంది. ఫలితంగా పల్లెల అభివృద్ధి వాయిదా పడుతోంది. సంక్షేమం స్థంభిస్తోంది.పంచాయతీ కార్యదర్శులు తమ జీతాలే గ్రామ అభివృద్ధికి ఖర్చు పెట్టే దుస్థితిలో ఉన్నారు. ఉద్యోగులం కానీ అప్పుల పాలు అయిపోతున్నాం. పై నుంచి ఆదేశాలు వస్తున్నా%ొ% క్రింద నిధులు లేక చేతులు విరిచేసే పరిస్థితి అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కోరలు చాస్తున్న రోగాలు**

మండలంలో రోజు రోజుకు జరాల బారిన పడుతున్న ప్రజలు దవాఖానాలకు క్యూ కడుతున్నారు.కనీసం వర్షాకాలం వీధులు వెంట బ్లీచింగ్ పౌడర్ ను కూడా నిధుల కొరతతో చల్లే పరిస్థితి కనిపించడం లేదు. రోడ్ల వెంబడి డ్రైనేజీలు ,చెత్తను తీసివేయడానికి కూడా నిధులు లేకపోవడంతో చేతులెత్తేసే పరిస్థితి కనిపిస్తుంది. వర్షాకాలంలో దోమలు, కీటకాలు ను అరికట్టటానికి దోమల మందులు కొట్టడానికి కూడా నిధులు లేని దుస్థితి గ్రామపంచాయతీలో కనపడుతుంది. ఇప్పటికే జ్వరాలతో దవాఖానాలకి వెళ్ళే ప్రజలు సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది.ఇలా అయితే ప్రజలు రోగాల తో పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**స్పందించని ప్రభుత్వం**

ఇది గ్రామాల సమస్య మాత్రమే కాదు%ొ% ఇది పాలనా వైఫల్యానికి నిదర్శనం. పల్లె అభివృద్ధి మాటలకే పరిమితమైతే, ప్రజల జీవన ప్రమాణాలు తీరని కలలుగానే మిగిలిపోతాయి.పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే, ప్రజల నమ్మకాన్ని ప్రభుత్వం కోల్పోతుందని ప్రజలు భావిస్తున్నారు